నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 04 సెప్టెంబరు 2024 పేజీలు 8

# వరద బాధితులకు టిజివి గ్రూప్స్ నుండి రూ. 10 లక్షలు


రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** విజయవాడలో సంభవించిన వరదల నుండి ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. వరద బాదితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి.. టి.జి.వి గ్రూప్స్ నుండి రూ. 10 లక్షలు విరాళం అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇలాంటి సంక్షోభ పరిస్థితుల్లో చిన్న, పెద్ద అని తేడా లేకుండా ఎలాంటి సహాయమైనా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. వరదల నుండి రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ఉదారంగా సహకరించాలని ఆయన కోరారు.

## డయేరియా బాధితులు

# కోలుకుంటున్నారు


బాధితులను పరామర్శిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి ,ఎమ్మెల్యే జయ సూర్య

- జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం
- బోరు నీటిని సేవించడంతోనే డయేరియా సమస్య
- గ్రామంలో పారిశుద్ధ్య లోపం కనిపిస్తుంది..
- డయేరియా కేసులు పెరగడం పట్ల అధికారులపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్

**పాములపాడు మేజర్ న్యూస్ :** డయేరియా బాధితులు కోలుకుంటున్నారు అని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. మంగళవారం నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్యతో కలసి జిల్లా కలెక్టర్ వేంపెంట గ్రామంలో పర్యటించారు. మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో ఆగస్టు 30వ తేదీన డయేరియా ప్రబలడంతో 35 మంది దాకా డయేరియా బారిన పడ్డారు. అందులో 35 మంది బాధితులు ఉండగా ఒకరు మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్రాజకుమారి నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్యతో కలిసి మంగళవారం వేంపెంట గ్రామాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించి బాధితులను

మిగతా 2లో

- 4500 హెక్టార్లలో మొక్కజొన్న సాగు,2919 హెక్టార్లలో పంట నష్టం
- నీట మునిగిన మొక్కజొన్న పంటలను పరిశీలించిన అధికారులు, టీడీపీ నాయకులు
- నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తాం
- ఎమ్మెల్యే బుడ్డా ఆదేశాలతో మొక్కజొన్న పంటల పరిశీలన

**ఆత్మకూరు, మేజర్న్యూస్:** మండల పరిధిలో గత మూడు నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. కొండంత ఆశతో అప్పులుచేసి మొక్కజొన్న పంటలను సాగు చేస్తే అకాల వర్షం వల్ల మొక్కజొన్న పంటలు నీట మునిగి పూర్తిగా నాశనమయ్యాయంటూ దిక్కు తోచని స్థితితో రైతన్నలు లబోదిబోమంటు గోడాడుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు 4500 హెక్టార్లలో మొక్కజొన్న పంటలను సాగు చేయగా 2919 హెక్టార్లలో మొక్కజొన్న పంట పూర్తిగా నాశనమైంది. భారీ వర్షాలతో రైతులు నష్టపోయారనే

మిగతా 2లో


నీటమునిగిన మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న దృశ్యం

## అకాల వర్షం..

# అపార నష్టం


భారీ వర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు, టిడిపి నాయకులు

## జిల్లాకు ప్రత్యేకంగా బడి భోజనం

# మెనూ రూపకల్పన


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్బాష

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ బడి భోజనానికి సంబంధించి జిల్లాలో స్థానిక అలవాట్లు,న సంప్రదాయలకు అనుగుణంగా నాణ్యత, తగిన పరిమాణం, పోషక విలువలతో కూడిన మెనూను ప్రత్యేకంగా రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు

మిగతా 2లో

# గుడ్ల గూబలు..

- పిల్లల గుడ్లను మింగుతున్న ఘనులు..
- కోడిగుడ్ల కాంట్రాక్టు ఇచ్చి..
- కాషాయం కండువా కప్పిన పార్థన్న
- గుడ్లను నల్ల బజారులో అమ్ముకునేందుకు..
- లీక్ అయిన ఆ నేతల ఆడియో కలకలం..

2లో

"గుళ్లు, ప్రజల ఇళ్లు, ఆఖరికి మరుగుదొడ్లను కూడా వదలకుండా మింగిన ఈ తిమింగలాలకు పిల్లల గుడ్లను మింగేయడం పెద్ద లెక్కేం కాదు. తన బలాన్ని పెంచుకోవడానికి ఎమ్మెల్యే పిల్లల కోడి గుడ్ల కాంట్రాక్టును ఓ నేతకు ఎరగా వేశారు. ఆ గుడ్లపై ఆశలు పెట్టుకున్న ఓ వైసీపీ నేత పార్థుడి చెంతకు చేరారు. పేద పిల్లల పొట్ట కొట్టి పిల్లల గుడ్లను నల్లబజారులో అమ్ముకోవడానికి బేరం కుదుర్చుకుంటున్న ఆ నేత ఆడియో సోషల్ మీడియా మధ్యమంలో కలకలం రేపుతున్న వైనంపై సూర్య ప్రత్యేక కథనం.."

## శ్రీశైలం జలాశయానికి తగ్గిన

# వరద ప్రవాహం



2లో

సూర్య బుధవారం | 04 సెప్టెంబరు 2024

## శ్రీశైలం జలాశయానికి తగ్గిన వరద ప్రవాహం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం తగ్గింది.జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2,18,873 క్యూసెక్కుల వరద నీరొచ్చి శ్రీశైలానికి చేరింది.దీంతో మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 883.80 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 208.7 టీఎంసీలుగా ఉంది.శ్రీశైలం జలాశయం నుంచి 3,37,687 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేశారు.రెండు జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.

# గుడ్ల గూబలు..

**ఆదోని, మేజర్న్యూస్ :** పేద పిల్లల్లో పౌష్టిక ఆహార విలువలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడి పిల్లలకు కోడిగుడ్లను అందిస్తున్నాయి. వాటిపై కన్నేసిన కొందరు అక్రమార్కులు పిల్లల పొట్టకొట్టే కార్యక్రమంలో పడ్డారు. ఆ గుడ్ల కాంట్రాక్టు కోసం కన్నతల్లిలాంటి పార్టీని పిరాయించేశారు. కాంట్రాక్టును కైవసం చేసుకున్నారు. పేద పిల్లలను పస్తులు పెట్టి తామేలా పైసలు నొక్కాలో ప్రణాళికలను చేసుకున్నారు. ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితంగా ఉన్న ఆయన చిన్ననాటి మిత్రుడైన ఓ వైద్యుడిత చేత ఈ తతంగాన్ని నడిపారు. ఆయనకు నజారనగా కొంత సొమ్మును ముట్టజెప్పినట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. దీనికితోడు కాంట్రాక్టు ఇచ్చిన ఎమ్మెల్యేకు సైతం నెల వారి మామూళ్లు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు జోరుగా వినిపిస్తుంది. దీంతో పిల్లల గుడ్లను పక్కదారి పట్టించి జేబులు నింపుకునేందుకు బేరసారాలు సాగించారు. ఎమ్మిగనూరుకు చెందిన ఓ కోడిగుడ్ల వ్యాపారితో రహస్యమంతనాలు జరిపారు. పాఠశాలలకు, అంగన్వాడి కేంద్రాలకు చేరాల్సిన కోడిగుడ్లను దారి మళ్లించే పనిలో పడ్డారు. ప్రభుత్వం పిల్లలకోసం కేటాయిస్తున్న కోడిగుడ్ల కోటాలో పూర్తిగా ఇస్తున్నట్లు నటించి అందులో సగం కోటాను తమ ఖాతాలో అమ్ముకునేందుకు రంగం సిద్ధం చేసుకున్న ఆ నేత ఆడియో విన్న ఆదోని ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. పార్టీ బలం పెంచుకోవడానికి పిల్లల పేరుతో మోసం చేయడం విడ్డూరంగా ఉందని ప్రజలు అసహించుకుంటున్నారు. అధికారం ముసుగులో నేతలు బరి తెగించారని నియోజకవర్గ ప్రజలు చీదరించుకుంటున్నారు.

## అకాల వర్షం..అపార నష్టం

(మొదటి పేజి తరువాయి)

విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వ్యవసాయాధికారులను, టిడిపి నాయకులను పురమాయించి క్షేత్రస్థాయిలో మొక్కజొన్న పంటలను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. మంగళవారం డివిజన్ ఎడిఎ బి. ఆంజనేయ, మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్రెడ్డిలు కలిసి కురుకుంద, కొట్టాలచెరువు, వడ్లరామాపురం గ్రామాల్లో నీటమునిగిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో భారీ వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. 4500 హెక్టార్లలో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేయగా 2919 హెక్టార్లలో పూర్తిగా నష్టపోయిందన్నారు. మొక్కజొన్న పంటలో నిల్వ ఉన్న నీటిని రైతులు త్వరగా తొలగించి యూరియా, పొటాష్లను వాడి పంటను కాపాడుకోవచ్చని, వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు.శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నీట మునిగిన పంటలను పరిశీలించడం జరిగిందని, నివేదికలు తయారు చేసి ఎమ్మెల్యేతో పాటు ఉన్నతాధికారులకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో కానిస్టేబుల్ ప్రతిభ



కానిస్టేబుల్ ఫర్వతుల్లాను అభినందిస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్న్యూస్ :** నంద్యాల త్రీ టౌన్ పోలీసుస్టేషన్లో కానిస్టేబుల్గా పని చేస్తున్న షేక్ ఫర్వతుల్లా రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించాడు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీలలో తిరుపతిలోని సంస్కృత సెంట్రల్ యూనివర్శిటిలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పర్వతుల్లా బంగారు పతకాన్ని సాధించాడు. వచ్చే నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరుగనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాండిచేర్చిలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పర్వతుల్లాను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రంతోపాటు జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు.జిల్లా ఎస్పీతోపాటు త్రీటౌన్ సీఐసూర్య మౌళిలు ఫర్వతుల్లాను అభినందించారు.

## అతిప్రాచీన క్రీడ అట్యా పట్యా: డాక్టర్ వాసురెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్:**

అతిప్రాచీన క్రీడ అట్యాపట్యా అని డాక్టర్ సి.వాసురెడ్డి అన్నారు. నగరంలోని ఔట్డోర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన జిల్లాస్థాయి అట్యాపట్యా ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.వాసురెడ్డి మాట్లాడుతూ చాణక్య సామ్రాజ్యం నుంచి ఉప్పర్ పట్టి క్రీడా అప్పటి నుంచి ఉందని, ఇప్పుడు ఆధునిక ప్రపంచంలో అట్యా పట్యా క్రీడగా ప్రాచీణ్యం చెందిందన్నారు. దక్షిణాసియాలో మాత్రమే ఈ గేమ్స్నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా సి.బెళగల్, జూపాడుబంగ్లా, పెద్దపాడు బృందాలు నిలిచాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఅట్యా పట్యా జిల్లా అధ్యక్షుడు నాగరత్నమయ్య, కార్యదర్శి బాలపవన్, విలువిద్య శిక్షకుడు వంశీకృష్ణ, బాలాజీరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డయేరియా బాధితులు కోలుకుంటున్నారు..

(మొదటి పేజి తరువాయి)



గ్రామంలో పర్యటిస్తు పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్,ఎమ్మెల్యే

పరామర్శించారు. ముందుగా కలెక్టర్ గ్రామంలో పర్యటించి పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో పారిశుద్యం లోపించడం గమనించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే గ్రామంలో ఏర్పడిన పారిశుద్ధ్య లోపంపై అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలో పరిశుభ్రత లోపించడం వల్లే రోజురోజుకు డయేరియా కేసులు పెరుగుతున్నాయని అధికారుల పనితీరు పట్ల ఆమె అసంతృప్తివ్యక్తం చేశారు. ఇందుకు అధికారులు మాట్లాడుతూ గ్రామంలో మినరల్ వాటర్ సప్లై చేస్తున్నట్లు కలెక్టర్కి తెలిపారు. పెద్ద గ్రామం కావడంతో శానిటైజర్ పనులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని అధికారులు కలెక్టర్కు వివరించారు. గ్రామంలో పరిశుభ్రత లోపించకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ సూచించారు.అనంతరం వైద్య శిబిరంలో ఉన్న



వైద్య శిబిరంలో డాక్టర్లతో మాట్లాడుతున్న కలెక్టర్,ఎమ్మెల్యే

బాధితులను కలెక్టర్ పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితుల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ,ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ, అతిసార వ్యాధి గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామంలో ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని నిల్వ ఉంచిన ఆహారాలు తినరాదని ఎప్పటికప్పుడు వేడి ఆహారాన్ని భుజించాలని సూచించారు.డయేరియాతో బాధపడుతున్న కొందరిని వివిధ ఆసుపత్రులకు తరలించడం జరిగిందని అందులో 18 మంది ఇండ్లకు వచ్చారని ఇంకా 12 మంది చికిత్స తీసుకుంటున్నారని డయేరియా బాధితులు కోలుకుంటున్నారని వారు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసు డాక్టర్లు గులాబ్బా నాగలక్ష్మి దేవి ఎంపీడీవో గోపికృష్ణ ఎమ్మార్వో సుభద్రమ్మ ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాకు ప్రత్యేకంగా బడి భోజనం మెను రూపకల్పన

(మొదటి పేజి తరువాయి)

పంపుతామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్బాష పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం రూపకల్పనపై డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్లు, హెచ్ఎంలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సెక్రటరీలతో కలెక్టర్ వర్క్షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద విద్యార్థులకు నాణ్యత, సరైన పరిమాణం, పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా మెనూలో ఏమేమి మార్పులు చేయాలన్న అంశంపై అభిప్రాయాలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక సంప్రదాయాలు, అలవాట్ల ప్రకారం వారంలో వరుసగా ఐదురోజులు గుడ్లు కాకుండా వీటికి ప్రత్యామ్నయంగా రెండు, మూడురోజులు పాలు, పండ్లు అందిస్తే బాగుంటుందన్న సూచనలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఈ సలహాలు, సూచనల ఆధారంగా పోషకాహార విలువలు ఏ మాత్రం తగ్గకుండా ప్రోటీన్తో కూఏడిన సమతుల ఆహారం ఉండేలా డే వైజ్ మెను చార్ట్ను రూపొందించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. వంట మనుషులు మధ్యాహ్న బడి భోజనాన్ని రుచికరంగా తయారు చేసే విధంగా ఉండాలని సూచించారు. ఈ వర్క్షాప్లో జేసీ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఈవో శామ్యూల్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీఎంహెచ్వో భాస్కర్రాజు, ఎంఈవోలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్త వహించాలి – డాక్టర్ నేగల హుసేన్



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డబ్ల్యు కొత్తపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నేగల హుసేన్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని డబ్ల్యు కొత్తపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ నేగల హుసేన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నేగల హుసేన్మాట్లాడుతూ సెప్టెంబరు 17వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని ప్రతి స్కూలు నందు ప్రతి అంగన్వాడి కేంద్రాల నుండి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలు వేయవలసిందిగా ఆశా కార్యకర్తలకు సూచించారు. సీజనల్ వ్యాధుల గురించి వాటిని ఎలా ఎదుర్కొనవలెనో విష యాల గురించి ఆశా కార్యకర్తలకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరి గింది. వైద్యాధికారి డాక్టర్ నేగల హుసేని, విస్తరణ అధికారి నారాయణ, పర్యవేక్షణ అధికారి ఎ. భాగ్యమ్మ, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నమర్రివీడులో డెంగ్యూ వ్యాధి నిర్ధారణ

**నివారణ చర్యలు చేపట్టిన వైద్యశాఖ**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని చిన్నమర్రివీడు గ్రామంలో 46 ఏళ్ల మహిళకు డెంగ్యూ వ్యాధి సోకినట్లు జిల్లా మలేరియా అధికారి నూకరాజు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనేస్థానిక వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది నివారణ చర్యలు చేపట్టింది.జిల్లా మలేరియా అధికారి నూకరాజు గ్రామాన్ని సందర్శించారు. వ్యాధి సోకిన రోగి ఇంటి పరిసరాలలో పెరిత్రియం ద్రావణంను పిచికారి చేసి ఈగలు, దోమలు పెరగకుండా ఉండేందుకు గాను నీటి గుంతలు మురుగునీరు నిలువ లేకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే అబాట్ ద్రావణంతో పిచికారి చేశారు. రోగి ఇంట్లో పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారు. రోగి ఇంట్లో నిలువ ఉన్న నీటిని చల్లి వేశారు. నీరు నిలువ ఉంటే అంద స్థైలో దోమలు, ఈగలు గుడ్లు పెడతాయిని అందచేత ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రోగి బందువులకు తెలిపారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు కోరారు. జ్వరం ఇతరత్ర ఆనారోగ్యలక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబయూనిట్ అధికారి సాయిబాబా, ఈవోపీఆర్డీ నాగేష్ ఆశావర్కర్లు పాల్గొన్నారు.



### ప్రాజెక్టుల వద్ద ఏ సమస్య వచ్చినా వెంటనే
# సమాచారం అందించాలి : సిఈ కభీర్ బాష

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ప్రాజెక్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా మాకు సమాచారం అందించాలని నీటిపారుదల శాఖ సిఈ కభీర్ బాష అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులర్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతం నుంచి శ్రీశైలం జలాశయంలోకి వరదనీరు భారీగా వచ్చి చేరుతుందని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులకు తెలిపారు. వరద సమయంలో ప్రాజెక్టు పరిస్థితి కాల్వల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అందులో భాగంగానే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులర్‌ను పరిశీలించేందుకు వచ్చామన్నారు. ప్రస్తుతం వరద తగ్గుముఖం పట్టడంతో పోతిరెడ్డిపాడు నుంచి దిగువకు నీటి విడుదల పెంచాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం 17500 క్యూసెక్కుల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచి దిగువకు నీటి విడుదల చేయాలని ఆదేశించారు. ఆ నీటిని బానకచర్ల నీటి సముదాయం నుంచి తెలుగుగంగకు 10 వేలు, కెసి ఎస్కేప్‌కు 6 వేలు, జిఎన్ఎస్ కాల్వకు 14 వేల క్యూసెక్కులు మళ్లించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం వెలుగోడు రిజర్వాయర్‌లో 14వేల టిఎంసిల నీటి నిల్వ ఉందని


పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అధికారులతో మాట్లాడుతున్న సిఇ కబీర్ బాష

ఆయన చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ సుబ్బరాయుడు, ఇఇ పార్థసారధి, డిఇ నాగేంద్రకుమార్, ఎఇ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి


అక్రమంగా భూకబ్జాలు చేసేందుకు పొక్లేన్‌తో పనులు చేస్తున్న దృశ్యం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని డి.బెళగళ్ గ్రామంలో అక్రమంగా భూమిని ఆక్రమించుకుంటున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలంటూ తహశీల్దార్‌కు దొడ్డిబెళగల్ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ నర్సన్న, నాగిరెడ్డి వినతిపత్రం అందజేశారు. బెళగళ్ గ్రామంలో సర్వేనెంబర్ 400లో నెంబయ్యస్వాములవార్ల సమాదుల దగ్గర స్థలంను అదే గ్రామానికి చెందిన ఈడిగ భీమయ్య, అతని కుమారుడు ఈడిగ నరసింహులు, సతీష్ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అలాగే దానిపక్కన ఉన్న చెరువును కూడా పూడ్చి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్ళారు. కావున ఈడిగ భీమయ్య, నరసింహులు, సతీష్ అనేవారిపై చర్యలు తీసుకొని భూకబ్జాను ఆపాలని కోరారు.

# వైసీపీ నాయకుడు మృతి
### భూమా కిషోర్‌రెడ్డి సంతాపం

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన అట్లా పరమేశ్వర్ రెడ్డి తనయుడు అట్ల నందీశ్వర్ రెడ్డి మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతి చెందిన వార్త ఆళ్లగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి తెలుసుకొని రాంపల్లి గ్రామంలో చేరుకొని మృతుడు అట్ల నందీశ్వర్ రెడ్డి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.


నందీశ్వర్ రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పిస్తున్న భూమా కిషోర్ రెడ్డి


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

### విజేతలను అభినందించిన
# గౌరు దంపతులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల ప్రకాశం జిల్లాలో జరిగిన ఇంటర్‌స్టేట్ కరాటే చాంపియన్‌షిప్‌లో కల్లూరుఉ చెందిన జయకర్, నిఖిల్‌లు రెండు, మూడవ స్థానాల్లో నిలిచారు. ఈ మేరకు మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి తమ నివాసంలో కరాటే విజేతలను అభినందించారు. ఇలాగే మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మైనార్టీ అధ్యక్షుడు ఫిరోజ్, పవన్‌కుమార్, శేషసాయి, కోచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కర్నూలును రాష్ట్ర రాజధానిగా ప్రకటించాలి



మాట్లాడుతున్న రాయలసీమ రవి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ముక్కారు పంటలు పండే అమరావతిలో రాజధానిని కట్టవద్దని హెచ్చరించినా ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాయలసీమ రవికుమార్, రాయలసీమ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సుంకన్న అన్నారు. మంగళవారం నగరంలోని ఆర్‌వీపీఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని ప్రమాదంలో ఉందని, ప్రత్యామ్నయ రాజధాని కర్నూలు అన్నారు. ప్రస్తుత పరిస్థితులే ఇలా ఉంటే భవిష్యత్తులో భారీ వర్షాలు కురిస్తే ప్రాంతం మునకకు గురి కావడమే కాక ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ప్రాణనష్టం, ఆస్తినష్టంకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. కర్నూలు జిల్లాకు చారిత్రక నేపథ్యం ఉందని, కావునా కర్నూలును రాజధానిగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసంత్‌కుమార్, విజయ్, సురేష్ పాల్గొన్నారు.

## క్రైం స్పాట్

# విద్యుత్ షాక్ తగిలి మహిళా మృతి



**బండిఆత్మకూరు రూరల్ , మేజర్ న్యూస్ :** విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని జి.సి పాలెం గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలు అనకల రామలక్ష్మి (32) భర్త అనకల్ సాములు తెలిపిన వివరాలు మేరకు తాను పొలం పనులు నిమిత్తం వెళ్ళగా ఇంటి చుట్టూ ప్రక్కల వారు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, ఇంటి బయట నిలబెట్టిన ఇనుప మంచమునకు ఫ్లస్ బాక్స్ కరెంట్ వైర్ ప్రమాదవశాత్తు తగిలి, మంచం ముట్టుకొని భార్య రామలక్ష్మి అక్కడిక్కడే తన భార్య మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త ఇద్దరు, పిల్లలు ఉన్నారు.పోస్టుమార్టం నివేదిక కొరకు మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతురాలి భర్త సామేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన గౌరు వెంకట్‌రెడ్డి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వడ్డె బాలన్న గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న టిడిపి నందికొట్కూరు నియోజక వర్గం ఇంచార్జ్ గౌరువెంకట్ రెడ్డి మంగళవారం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మృతి చెందడం బాధాకరమని అధైర్య పడవద్దు అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తెలుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ గ్రామ నాయకులు జయకృష్ణ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైసీపీ నేత ప్రతాప్‌రెడ్డి వర్ధంతి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు, సీనియర్ వైసీపీ నాయకుడు తుగ్గలి ప్రతాప్‌రెడ్డి 4వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం తుగ్గలిలో నిర్వహిస్తున్నట్లు వైసీపీ నేత తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వర్ధంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలను సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.


ప్రతాప్‌రెడ్డి(ఫైల్‌ఫోటో)

# కర్ణాటక మద్యం పట్టివేత


అక్రమ కర్ణాటక మద్యాన్ని పట్టుకున్న పోలీసులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన చూడి యల్లప్ప అనే వ్యక్తి నుండి దాడులు చేసి కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నటుల యస్ఐ చంద్రమోహన్ తెలిపారు. సిఐ ఆదేశాల మేరకు వందగల్లు గ్రామానికి చెందిన చూడి యల్లప్ప 576 90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను కర్ణాటక నుండి ఉరుకుంద క్రాస్‌వద్ద తరలిస్తుండగా దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో స్కూటర్‌ను, వ్యక్తిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వందగల్లు గ్రామంలో అక్రమ కర్ణాటక మద్యం విచ్చలవిడిగా ఉన్నట్లు బిజేపి నాయకులు ఫిర్యాదుచేయడంతో యస్ఐ చంద్రమోహన్ ప్రత్యేక నిఘాపెట్టి కర్ణాటక మద్యాన్ని పట్టుకోవడంతో గ్రామస్తులు, బిజేపి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. అలాగే మట్కా మహమ్మారిని గ్రామంనుండి తరమివేయాలని కోరుతున్నారు.

# మొక్కలు నాటి పరిరక్షిద్దాం: ఎమ్మెల్యే గౌరు

**కర్నూలు, మేజర్‌న్యూస్:** మొక్కలను నాటి వాటిని పరిరక్షించుకుందామని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యేను పీఆర్‌టీయూ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు ఆదినారాయణరెడ్డి, మద్దిలేటి, ఏవీజేవీ ప్రసాద్, ప్రభుదాస్ శ్రీనివాసులు, పద్మజ, హర్షియ, బేగం, మండల విద్యాశాఖ అధికారి–2 ఓంకార్‌యాదవ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు ఉచితంగా అందజేస్తున్న జన సైనికులు

## బాల, బాలికలు చదువుపై ఆసక్తి కనబరచాలి

**ఆలూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థిని, విద్యార్థులు చదువుపై ఆసక్తి కనబరచాలని పాఠశాలకు,గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జనసేన ఐటి కోఆర్డినేటర్ రంజిత్,ప్రధాన ఉపాధ్యాయురాలు రాజమ్మ లు తెలిపారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు జన సైనికుల ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి 25,000 విలువచేసే ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని, విద్యార్థిని విద్యార్థులలో కూడా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆశించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చత్రపతి, శ్రీనివాసులు, వీరేష్, రాముడు, ఈరన్న, పరమేష్, మల్లికార్జున, శేఖర్, మున్నా,మునీర్, జగదీష్, ఉపాధ్యాయురాలు గౌతమి, మౌనిక, దానమ్మ, గీత, రఘు రెడ్డి, తేజ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీ మద్యం దుకాణాలు బందుకు పిలుపు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల ఏడవ తేదీ మద్యం దుకాణాలు బందుకు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చిందని జిల్లా ఉపాధ్యక్షుడు ఎం మనోహర్ రెడ్డి రాష్ట్ర జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జతిన్ చంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వమద్యం దుకాణాల్లో గత ఐదు సంవత్సరాలుగా సూపర్వైజర్లు సేల్స్మెన్లుగా నిర్వహిస్తున్నామని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టక ఉద్యోగ భద్రత కల్పించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ ఎక్సైజ్ మినిస్టర్ కొల్లు రవీంద్ర లను కలిసామని కానీ ఇప్పటివరకు స్పందించలేదని అన్నారు. మద్యం కాణాలు ఇకపై ప్రైవేటు టెండర్ ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తారని వస్తున్న కథనాలపై ప్రభుత్వం స్పందించాలని లేనిపక్షంలో ఏడవ తేదీ మద్యం దుకాణాల బందుకు యూనియన్ పిలుపునిచ్చిందని తెలిపారు అనంతరం నోటీసును ఎక్సైజ్ ఇంచార్జ్ సుధీర్ బాబు డిపో సీఐ కృష్ణమూర్తికి అందజేశామని తెలిపారు.

## ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

**కల్లూరు, మేజర్‌న్యూస్:** లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను త్వరిగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు మండల పరిధిలోని పెద్దటేకూరు హౌసింగ్ లేఅవుట్‌లో లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. ఇళ్లను త్వరగా పూర్తి చేసే బిల్లులను చెల్లిస్తామన్నారు. ఆయన వెంట ఈవోఆర్డీ రవికిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, మాధవి ఉన్నారు.

## సహాయ సాంఘీక సంక్షేమ అధికారిగా బట్టు అంకన్న



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు సహాయ సాంఘీక సంక్షేమ అధికారిగా బట్టు అంకన్న బాధ్యతలు చేపట్టారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇది వరకు సహాయ సంక్షేమ అధికారిగా పనిచేసిన సుబ్బారెడ్డి సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఉన్నతాధికారులు తనను నియమించినట్లు అంకన్న తెలిపారు. ఆత్మకూరు తాలూక సహాయ సంక్షేమ అధికారిగా గ్రేడ్-1 అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అంకన్న తెలిపారు.

## ఎస్ఐను కలిసిన మండల టీడీపీ అధ్యక్షుడు



ఎస్ఐను సన్మానిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలిలో ఎస్ఐ క్రిష్ణమూర్తి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, సర్పంచ్ రాముల విజయ్, టీడీపీ నాయకులు పగిడిరాయి నక్కల దామోదర్, డాక్టర్ చంద్ర, ఎద్దులదొడ్డి శ్రీనివాసులుగౌడ్, రాతన మైరాముడు, రామకొండ లాలన్న మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రిష్ణమూర్తి సన్మానించారు. మండలంలో శాంతి,భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండే విధంగా చూడాలని కోరారు.

### ఆదోని డివిజన్‌లో

# ఆస్పరి అసిస్టెంట్ ఇంజనీరు ఎవరు...?

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** విద్యుత్ శాఖ ఆదోని డివిజన్ ఆస్పరి తాలుకాలో అసిస్టెంట్ ఇంజనీర్ ఇంచార్జీ కావడంతో అన్ని తానే పని చేస్తూ, విచ్చల విడిగా రైతులను వేధిస్తున్న ఎనర్జీ అసిస్టెంట్! అన్ని తానై ఎస్టిమేషన్ వివరాల్లో స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ తీగలు ఇవ్వాలన్న వాటిని ఎస్టిమేషన్లు వేయాలన్న ఈయనకు ముందుగా సమర్పించుకుంటేనే ముందుకు వెళ్లాయి లేకపోతే ఎక్క వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఆస్పరిలో మారింది. ఇందులో ఉన్నతాధికారులు చూస్తూ, అంటి అంటనట్లుగా చూస్తున్న చోద్యం ప్రస్తుతం అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వమైన పట్టించుకోని రైతులు




విద్యుత్ సబ్ స్టేషన్

కట్టిన ఎస్టిమేషన్ డబ్బులు, డిడిలకు వెంటనే సర్వీస్ నెంబర్లు రిలీజ్ చేస్తూ, ఎస్టిమేషన్లు త్వరగా మంజూరు చేస్తూ, రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఆస్పరిలో ఉన్న ఎనర్జీ అసిస్టెంట్ లైన్మెన్ లేకపోవడంతో అసిస్టెంట్ ఇంజనీర్ లేకపోవడంతో అన్ని తానై విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. వెంటనే ఈయన సచివాలయం ఉద్యోగి కావున సచివాలయానికి సంబంధించిన ఉన్నతాధికారులు వెంటనే ఈయనకు సంబంధించిన విధి నిర్వాహణలు ఏర్పాటు చేయాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు. లేనియెడల మండల రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా వీరభద్రేశ్వరస్వామి జయంతి

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** శ్రీ వీరభద్రేశ్వరస్వామి జయంతి కార్యాక్రమాన్ని భక్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెద్దహ్యట గ్రామంలో కొలువైన వీరభద్రేశ్వరస్వామికి ఆలయ అర్చకుడు రాచయ్యస్వామి రుద్రాభిషేకం, దూప దీపారాధన, మహామంగళారతి పూజలను చేసి స్వామి వారికి ఆకుల పూజ,ఆకుల అలంకరణను విశేషంగా చేశారు. మండలంలోని హొళగుంద, వందవాగలి వివిధ గ్రామాల్లో వీరభద్రేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేకంగా పూజలు చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.



విశేష అలంకరణలో పెద్దహ్యట వీరభద్రేశ్వరస్వామి

### కంది పంటలో ఎండు తెగులు

## నివారణ చర్యలు చేపట్టాలి : ఏవో

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** కంది పంట లో వర్షాకాలం చివరిలో ఎండు తెగులు వచ్చే ప్రమాదం ఉందని కావున రైతులు గమనించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ తెలిపారు.ఎండు తెగులు వచ్చిన కంది పంటలో మొక్కలు ఎండి పోవునని మరియు వేరు గమనిస్తే నల్లగా మాడిపోయి ఉంటాయని ఎండు తెగులు వచ్చిన కంది పంటకు వెంటనే లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ అనే మందును ఎండిపోయిన కంది మొక్కకు మరియు ఆ చుట్టూ ఉన్న కంది మొక్కల కు స్ప్రేయర్ నోజల్ తీసేసి వేరు భూమి తడిసి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రతి యేడాది కంది పంట వేయడం వలన ఎండు తెగులు వస్తుందని కావున ఎండు తెగులు వచ్చిన పొలం ను జొన్న లేదా సజ్జ లేదా ఆమోదం లేదా పొగకు పంట తో మరుసటి యేడాది పంట మార్పిడి చేయాలని సూచించారు.

## ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటీయూ నగర కార్యదర్శి సాయిబాబా, నగర నాయకులు టి.రాముడు, కె.సుధాకరప్ప, జి.ఏసు డిమాండ్ చేశారు. మంగళవారం కల్లూరు అర్బన్‌పరిధిలోని పరీన్‌నగర్, కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పిహెచ్‌సీ సెంటర్లలో పనిచేస్తున్న మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం ఆశావర్కర్లు భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణవేణి, రాణి, రేణుక, జ్యోతి, మహేశ్వరి, నాగేశ్వరి, మద్దమ్మ, జీవనజ్యోతి, రాఘవేంద్రమ్మ, రాజేశ్వరి, లలిత, సావిత్రి, రామేశ్వరి, ప్రశాంతి, ప్రమీల, సరోజ పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను డిఐజి తనిఖీ

### క్షేత్రగుడి చెక్‌పోస్టును పరిశీలించిన డిఐజి, డీఎస్పీ

**ఆలూరు, హొలహర్వి, మేజర్‌న్యూస్:** ఏపీ, కర్ణాటక సరిహద్దులైన క్షేత్రగుడి, మార్లమడికి చెక్ పోస్టులను తనిఖీ నిమిత్తం కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఆలూరు, హొలహర్వి పోలీస్ స్టేషన్ లను సందర్శించారు. మంగళవారం పత్తికొండ డిఎస్పీ వెంకట రామయ్య తో కలిసి క్షేత్రగుడి చెక్ పోస్టును తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆలూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సరిహద్దులో నిఘా పెంచాలని సిసి కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు.సరిహద్దు ప్రాంతాల నుండి గంజాయి, అక్రమ మద్యాన్ని నిరోధించాలని పోలీసులకు సూచించారు. అలాగే చట్టం ప్రకారం స్టేషన్ కు వచ్చే ప్రజలకు సత్వర న్యాయం అందించాలని వారు ఆదేశించారు. కార్యక్రమంలో



క్షేత్రగుడి చెక్ పోస్టు ను పరిశీలిస్తున్న డిఐజి కోయ ప్రవీణ్

సిఐ శ్రీనివాస నాయక్,ఎస్సై నరసింహులు, చంద్ర,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.అలాగే హొలహర్వి స్టేషన్ నందు వినాయక విగ్రహాలపై ఎస్సై చంద్ర ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు.మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే పోలీసు అనుమతి తీసుకోవాలని వారు ప్రజలకు సూచించారు.

# అగ్నికి ఆహుతైన మూగజీవాలు

- ప్రమాదవశాత్తు గుడిష అంటుకొని 85 గొర్రెల దహనం
- లబోదిబో పొమ్మంటున్న బాధితుడు మిట్టపల్లి కృష్ణయ్య
- ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** పట్టణ శివార్లలోని బృందావన్ కాలనీ వెంచర్ సమీపంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో 85 గొర్రెలు అగ్నికి సజీవ దహనం అయ్యాయి. బాధితులు గొర్రెల యజమాని మిట్టపల్లె కృష్ణయ్య కథనం ప్రకారం రాత్రి 11 గంటల సమయంలో గొర్రెలకు దోమలు కుట్టకుండా పొగబెట్టాడు. అర్ధరాత్రి కృష్ణయ్య నిద్రిస్తున్న సమయంలో దోమల కొట్టకుండా ఏర్పాటుచేసిన పొగ రాజు కొని ప్రమాదవశాత్తు గుడిసె అంటుకుంది. ఈ ఘటనలో 85 గొర్రెలు అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు 15 లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిలినట్లు కృష్ణయ్య వాపోయారు. ప్రభుత్వం సహాయం అందించాలని విన్నవించారు. ఇది ఇలా ఉండగా దుర్ఘటన జరిగిన ప్రదేశాన్ని పట్టణ సీఐ చిరంజీవి బృందం, ఏడి వరప్రసాద్ లు పరిశీలించారు.


అగ్నికి సజీవ దహనమైన గొర్రెలు


ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ ,చిరంజీవి బృందం

# పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**బండిఆత్మకూరురూరల్, మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన పంట పొలాలలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మంగళవారం పరిశీలించారు. మండలంలోని పెద్దదేవలాపురం, లింగాపురం, ఏ.కోడూరు, పార్నపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి వరి పంట పొలాలను పరిశీలించారు. వర్షాల వల్ల వరి పంట నీటిలో మునిగాయని మరుసటి రోజు పొలాల నుండి నీటిని తీసివేయడం జరిగిందని రైతులు జిల్లా వ్యవసాయ అధికారికి తెలిపారు. అనంతరం రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ మాట్లాడుతూ పిలకలు కట్టే దశలో ఉన్న వరి పొలాలలో 20 కిలోల యూరియా 20 కిలోల పొటాష్ కలిపి చల్లాలని తద్వారా నష్టం వాటిల్లకుండా పంట త్వరగా పుంజుకుంటుందని తెలిపారు. నీటిని మునిగిన పంట వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని అక్కడున్న రైతులతో తెలిపారు. డ్రోన్ తో పిచికారి చేయడం ద్వారా తక్కువ సమయంలో



ఎక్కువ విస్తీర్ణం పిచ్చికారి చేయవచ్చని కోడూరులో రైతులు తెలిపారు. వీరితో పాటు ఆర్ఏఆర్ఎస్ జాన్సన్,శాస్త్రవేత్తలు రవికుమార్,బాలాజీ నాయక్, శివరామ కృష్ణా, ఏడిఏ రాజశేఖర్,మండల వ్యసాయాధికారి స్వాతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు పెట్టడం వైసీపీ నైజం


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** తప్పుడు కేసులు పెట్టడం వైసీపీ నైజమని బనగానపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారంనాడు స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిరోజునాడు చేసిన వాఖ్యలను వారు తిప్పికొట్టారు. తప్పుడు కేసులు బనాయించడం వైకాపా నాయకులకే చెందుతుందని ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రిగా బి.సి జనార్ధన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి 73రోజులు మాత్రమే అయ్యిందని అప్పుడే రోడ్లు గుంతలమయం అయ్యాయని రోడ్డును పట్టించుకోవడం లేదని వారు విమర్శించడం ఎంత వరకు సమంజసం అన్నారు. బి.సి జనార్ధన్ రెడ్డి మంత్రిగా రాష్ట్రం అంతటిని పోవాల్సిన బాధ్యత ఉంటుందని కనీసం 6నెలలైనా సమయం ఇవ్వాలని గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నియోజకవర్గాన్ని మొదటిస్థానంలో నిలిపారని అలాంటి వ్యక్తి మంత్రిగా పనిచేస్తే రాష్ట్రన్ని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతారని వారు తెలిపారు. 5సంవత్సరాలు వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఎంత అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కేవలం ప్రభుత్వం మీద బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పింఛన్ పెంచుతానని చెప్పి ఈ సంవత్సరం 250 రూపాయలు పెంచుతూ వారిని మోసం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటి నెలలోనే పింఛన్‌ను 4వేలు చేయడంతోపాటు మూడు నెలల బోనస్ 3వేలతో కలిపి 7వేలు అందించారని గుర్తు చేశారు. అంతేకాక ప్రతి హామిని తెలుగుదేశం పార్టీ నెరవేరుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, బనగానపల్లె పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, మద్దిలేటి రెడ్డి, బొబ్బల గోపాల్ రెడ్డి, ఖాసీం, సలాం తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఐదేళ్ళల్లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్‌మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాను నిర్వహించారు. ఈజాబ్ మేళాలో డీఆర్‌డీఏ శ్రీధర్‌రెడ్డి, సోమశివారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుబ్బన్న, 36వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ, చుట్టుపక్కల ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 8 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని


హాజరైన నిరుద్యోగ యువతీ, యువకులు

దాదాపు 750కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయమన్నారు.


జాబ్‌మేళా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతినెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐదేళ్ళల్లో లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్నదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. ఈజాబ్ మేళాలలో 586మంది యువకులు పాల్గొనగా 196మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారు. ఈజాబ్ మేళాలలో జిల్లా ఉపాధి కల్పనా అధికారి సోమశివారెడ్డి, నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శైలజారాణి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్‌మెంట్ అధికారి సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

## ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి పేదరికం అధిగమించి చదువులో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని నన్నూరు గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్కులు పెన్సిల్ పెన్నులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ సమాజంలో జీవితాలను మార్చేది చదివేనని చదువు చాలా గొప్పదని దానికి కులమత జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎస్సీ కాలనీలోని పాఠశాలలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓంకార్ యాదవ్ టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి విజయుడు కాజామియా శంషుద్దీన్ వడ్ల భాష సర్కార్ మోహన్ ప్రధానోపాధ్యాయులు పెద్ద స్వామి, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రాణేష్ కుమార్ , స్కూల్ చైర్మన్ పాపారాయుడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్‌లో పారిశుద్ధ్య పనులు



**పాణ్యం, మేజర్‌న్యూస్:** పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి గారి ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి ఆనంద రావు తెలిపారు. మంగళవారం స్థానిక ఇందిరానగర్‌లో పారిశుద్ధ పనులు చేయించారు. కంపచెట్లు తొలగించి , కాల్వల్లో పూడిక తీసి , కాల్వలను వెడల్పు చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.ఆర్.డి సులోచన, పంచాయతీ సెక్రటరీ శివ,మాజీ జెడ్పిటిసి నారాయణమ్మ, టిడిపి నాయకులు ఖాదర్ బాషా, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమద్దిలేటయ్యాలో వనం మనం

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్:** బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి ఆలయ పరిసరాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వనం మనం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ఈ.ఓ ఎం.రామాంజనేయులు తెలిపారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణమునకు చెందిన రాయల్ మోటార్స్ యజమాని పి.సోమన్న దంపతులు గోల్డెన్ డేస్మోడియా రకంనకు చెందిన 30 మొక్కలను అందచేసినట్లు వారు తెలిపారు. మొక్కలను ఆలయ ఈఓ ,మరియు సిబ్బంది దాతలు క్షేత్ర పరిసరాల్లో నాటినట్లు తెలిపారు.



## వరద సహాయక చర్యల కోసం

# 12 బృందాలు తరలింపు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** విజయవాడ పరిసర ప్రాంతాఓల్ల వరదల ప్రభావంతో నెలకొన్న పరిస్థితుల రీత్యా సహాయక చర్యల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి 12బృందాలను పంపినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సహాయక బృందాలను పంపుతున్నట్లు తెలిపారు. ఒక్కో బృందంలో 8మంది సభ్యులు ఉంటారని, ఈ బృందంలో ఎలక్ట్రీషియన్, ప్లంబర్‌తోపాటు పారిశుధ్య కార్మికులు ఉంటారన్నారు. కర్నూలు డివిజన్‌లో కోడుమూరు నుంచి రెండు బృందాలు, గొందిపర్ల నుంచి ఒక బృందం ఉన్నాయన్నారు. పత్తికొండ డివిజన్ నుంచి ఆలూరు, మద్దికెర నుంచి ఒక్కో బృందం, పత్తికొండ నుంచి రెండు బృందాలు బయలుదేరాయన్నారు. ఆదోని డివిజన్ నుంచి ఆదోని, కోసిగి, గోనెగండ్ల, మంత్రాలయం, హోళగుందా నుంచి ఒక్కో బృందం ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో త్వరితగతిన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ బృందాలు సహాయపడతాయన్నారు.

సూర్య



# వైసీపీ నాయకులు ఒక్క వాటర్ బాటిల్ సహాయం చేయలేకపోయారు..!

- సీఎం చంద్రబాబును విమర్శించడం సిగ్గుచేటు
- ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని విజయవాడ ప్రాంతంలో వరదలు వచ్చి అత లాకుతలం అవుతుంటే ఉదయం రాత్రి అనే తేడా లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు వెళ్లి నేను ఉన్నానని భరోసా కల్పిస్తున్న ఆయన పై మాజీ సీఎం జగన్, వైసీపీ నాయకులు బురద జల్లడం సిగ్గుచేటని, వైసిపి నాయకులు ఫోటోలకు స్టిల్ ఇవ్వడం తప్ప ఒక్క సింగల్ వాటర్ బాటిల్ కూడా సహాయం చేయలేకపోయారని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆయన మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో విలేఖర్లతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు హెలికాప్టర్ లో తిరిగిన మాజీ సీఎం జగన్ ఓడిన తర్వాత మొదటిసారి ప్యాంట్ పట్టుకొని నీళ్లలో దిగారన్నారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు బురద జల్లడం ప్రజలందరూ గమనిస్తున్నారని, రాష్ట్రానికి ఎంతో క్లిష్ట పరిస్థితులు వచ్చినా రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే తెలిపారు. వరద బాధితులకు సౌకర్యాలతో పాటు డ్రోన్ల ద్వారా భోజనాలు అందిస్తుంటే జీర్ణించుకోలేక తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు యంత్రంగామంతా అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని తెలిపారు. అలాగే ఐదేళ్లలో పూర్తి చేయాల్సిన అండర్ గ్రౌండ్ ప్రాజెక్టును ఎంతవరకు పూర్తి చేయలేకపోయారు. గత ప్రభుత్వంలో మంజూరైన పందులను కక్షసాధింపు చర్యలకు పోకుండా యధావిధిగా కొనసాగిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వంలో చేనేతలకు 100 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ అమలులోకి వచ్చిందన్నారు. చేనేత వినియోగదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మరోపక్క నాయి బ్రాహ్మణులకు, రజకులకు, ఎస్సీ ఎస్టీలకు కూడా సబ్సిడీ లభిస్తుందన్నారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# అంతర్వేది పవిత్రోత్సవాలకు అహోబిలం నుండి పవిత్రాలు



పవిత్రమాలలను అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలోని అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి వారి పవిత్రోత్సవాలకు వినియోగించే పవిత్ర మాలలను అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అంతర్వేది తీసుకువెళ్లారు. శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి పవిత్రోత్సవాలు పవిత్ర మాలలకు గత కొన్ని సంవత్సరాల నుండి రంగారావు గోష్టి సభ్యుల తరపున పవిత్రమాలను శ్రీఅహోబిలం లక్ష్మీనరసింహస్వామి పాదాల చెంత ఉంచి ఆ పవిత్రమాలను అంతర్వేది అర్చకులకు అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో అహోబిలం దేవస్థానం ముద్రకర్త,ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలచార్యులు, మనియర్ సౌమ్య నారాయణన్, భార్గవ,శ్రీవత్సవ ,మారన్ శఠగోపన్, శ్రీ అంతర్వేది దేవస్థానం ప్రధానార్చకులు సుదర్శనమ్ రమేష్పవిత్రమాలలనుఅందచేశారు. ఈకార్యక్రమంలో రంగారావు గోష్టిసభ్యులు ఎలక్ట్రికల్ ఏడిఇడి. రవికాంత్ చౌదరి,ఉప్పల ప్రసాదు, ఎం వీరచంద్ర, సుబ్రహ్మణ్యం, శేషునాయక్, వెంకీ, త్రిలోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషలో విద్యార్థులు పట్టు సాధించాలి

శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని సంజీవనగర్ శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాలలో మంగళవారం 'కమ్యూనికేటివ్ కాన్క్లేవ్ కంటెంట్ ఇంటర్ స్కూల్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ హాజరై ప్రారంభించారు ఈ పోటీలలో శ్రీ శాంతినికేతన్ పాఠశాలలు, శ్రీ సంకల్ప్ పాఠశాలలు కలిపి మొత్తం 5 బ్రాంచీల విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ఆయా తరగతుల వారిగా అంశాలను ముందుగా నిర్ణయించి ఆంగ్ల పద్ధతిలో వక్తృత్వ పోటీని నిర్వహించడం జరిగింది. ఈ పోటీ నందు విద్యార్థులు ఉపకరణ సామాగ్రిని ఉపయోగించి, చక్కని హావభావాలతో ఈ వక్తృత్వ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిలోని సృజనాత్మకతను గుర్తించి ఆంగ్లం మాట్లాడటం పట్ల వారికి ఉన్న భయాలను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెలలో నిర్వహిస్తూ విద్యార్థులలో ఉన్న భయాలను పోగొట్టడమే కాక ఏ విషయం పైనగాని ఇంగ్లీషులో అనర్గళంగా, స్వేచ్ఛగా మాట్లాడగలిగే సామర్థ్యాన్ని తమ విద్యార్థులకు అందించాలన్నది తమ లక్ష్యమని వివరించారు. ఈ పోటీలో యుకెజి నుండి తొమ్మిదవ తరగతి వరకు గల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి తరగతి నుండి విజేతలను నిర్ణయించి మొదటి, రెండవ బహుమతులు అందజేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# పెద్దకడుబూరులో ఈదురు గాలులుతో కూడిన భారీ వర్షం..!

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- పొంగిపొర్లుతున్న వంకలు వాగులు
- కోతకు గురవుతున్న పలు ఆర్అండ్ బి. పంచాయతీ రోడ్లు
- పట్టించుకోని ఆర్ అండ్ బి. పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు
- వర్షానికి రోడ్లన్నీ బురద మయం





**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో మంగళవారం 5గంటల ప్రాంతంలో ఈదురుగాలలుతో కూడిన భారీ వర్షం కూరవడంతో మండల పరిధిలోని అనేక గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అలాగే భారీ వర్షాలు కురవడంతో వంకవాగుల్లో పొంగి పొర్లి ప్రవహిస్తున్నాయి. అదే విధంగా వర్షాలకు పెద్దకడుబూరు ఆదోని మధ్య గల ఆర్అండ్‌బి రోడ్డు. పెద్దకడుబూరు కంభళదిన్నె. మాలపల్లె ఎమ్మిగనూరు మధ్య గల ఆర్ అండ్ బి. రోడ్లుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అలాగే మరి కొన్ని గ్రామాల్లో పంచాయతీ రోడ్లు అధ్వానంగా తయారైయ్యాయి. వర్షాలకు పలురోడ్లుకోతకు గురైన ఇటు ఆర్ అండ్ బి. అటు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఏమాత్రము పట్టించుకోవడం లేదన్నా విమర్శలు గ్రామాలలో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పంట పోలాల్లో వర్షం నీరు నిల్వ కారణంగా పంటలు కుళ్లి పోతున్న కనీసం వ్యవసాయ సిబ్బంది పంటపోలాలను పరిశీలించిండానికి కూడా రావడం లేదని పలువురు రైతులు అధికారులపై ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వర్షానికి పలు గ్రామాలలో రోడ్లు బురద మయంగా మారాయి. దీంతో ప్రజలు రోడ్ల పైకి రావాలన్న అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్ళే దారిలో రోడ్డంత బురద మయమైయిందని కార్యాలయానికి వెళ్ళాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెల్పుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతకు గురైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# వెబ్ కౌన్సిలింగ్‌కు దరఖాస్తు చేసుకోండి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశం కోసం ఏపీ ఐసెట్-2024లో ఉత్తీర్ణులైన విద్యార్థులు రెండో విడత వెబ్ కౌన్సిలింగ్ కోసం ఈ నెల 4వతేదీ నుంచి 7వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ మంగళవారం తెలిపారు. ఏపీ ఐసెట్-2024లో ఉత్తీర్ణులైన విద్యార్థులు డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్సిటీలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులన్నారు. ఈ నెల 17వతేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని, 17వతేదీ నుంచి 21వతేదీలోపు యూనివర్సిటీ కళాశాలలో విద్యార్థులు రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు.

# అన్ని దానాల కంటే నేత్రదానం ఉన్నతమైనది



నేత్రదాన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** అన్ని దానంలలో కంటే నేత్రదానం చాల గొప్పదని ప్రపంచాన్ని చూపించే శక్తి ఒక్క నేత్రంకు మాత్రమేవుందని జిల్లా అంధత్వ నివారణ వైద్యులు రమేష్ డాక్టర్ కార్తీక్, రమేస్ కుమార్ అన్నారు. మంగళవారంమండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు 39 వ నేత్ర దాన పక్షోత్సవాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఈనెల 8వ తేది వరకు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే నేత్ర దానం పట్ల ప్రజలకు అవగాహన కల్పిం చాల్సిన బాధ్యత వైద్య, ఆరోగ్య సిబ్బందిపై ఉందన్నారు. నేత్ర దానం వల్ల మరో వ్యక్తికి చూపు ప్రసాదించిన వారవుతారని వారన్నరు. ఈ కార్యక్రమంలో వైద్యుసిబ్బంది జగదీష్ శాంతమ్మ, భారతి, సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# పండగను ప్రశాంతంగా నిర్వహిద్దాం- రూరల్ సిఐ



మాట్లాడుతున్న రూరల్ సిఐ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండగను ప్రశాంతంగా నిర్వహించుకుని,నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో ముగించాలని ఆళ్ళగడ్డ రూరల్ సిఐ కంబగిరి రాముడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితిని ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. విగ్రహాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలన్నారు. గణపతి మండపంవద్ద విద్యుత్ సరఫరాలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రిపూట మండపం వద్ద ముగ్గురు వలంటీర్లు కాపలాగా ఉండాలన్నారు. ముఖ్యంగా మండపాలు ఏర్పాటుచేసేవారు ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలన్నారు. పోలీసులు నిఘా ఉంటుందని విగ్రహాలు ఏర్పాటుచేసే నిర్వాహకులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. మద్యంసేవించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొంటే చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో హిందు,ముస్లీం మత పెద్దలు,పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు నేత్రదానం చేయండి



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు నేత్రదానం చేసి దృష్టిలోపం ఉన్న వారికి నేత్ర జ్యోతిని వెలిగించాలని ఎంపీడీవో మేరి, వైద్యాధికారి మహమ్మద్ బేగ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పాలంచెరువు చెంచుగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా దృష్టి లోపాలు, కంటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. సాధారణ లేదా దురదృష్టవశాత్తు ఒక వ్యక్తి మర ణించినట్లయితే ఆరు గంటల్లోపు కళ్ళను దానం చేయవచ్చునన్నారు. కంటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యాధికారి షేక్ షావలి, టిసి సూజర్‌వైజర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో శనివారం భారీ వర్షాలకు మట్టి మిద్దెలు కూలిన బాధిత కుటుంబాలకు బంగారం హుస్సేన్‌భాష మానవత్వం చాటుకుంటూ బాధితులు సుద్దమల్ల రామ బ్రహ్మయ్యలకు నిత్యవసర సరుకులు కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సద్దాం హుస్సేన్ మురళీమోహన్ మల్లికార్జున నాగయ్య నాగేశ్వరరావు రామన్న శరత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహార మహోత్సవాలు..



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని రెండోవ సచివాలయం పరిధిలో3,4,5,11 అంగన్వాడి సెంటర్లలో సిడిపిఓ .లుక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆహార పౌష్టిక మహోత్సవాలకు బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలతో సహా తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టిక ఆహారాన్ని సమతుల్యంగా తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిందన్నారు. బాలింతలు పోషకాహారం సమతుల్యంగా తీసుకోవడం వలన అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యంగా ఉండే శిశువుని చూడవచ్చున్నారు. తల్లులు గర్భవతి నుంచి పౌష్టిక ఆహారం తీసుకోవడంవలన బాలింత మరణాలు,శిశువు మరణాలు అరికట్టొచ్చునీ సూపర్వైజర్ సునీత గర్భవతులకు తెలియజేయడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఈదమ్మ ,సరస్వతి, మాబున్నీ ,రామలక్ష్మమ్మ , మహిళా సంరక్ష పార్వతి, అంగన్వాడి హెల్పర్స్ జ్యోతి, మహేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీలలో ప్రతిభ చాటిన ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థి




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** అబాకస్ పోటీలలోఎల్కెఆర్ గ్లోబల్స్కూల్ మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి రిత్విక్ అత్యుత్తమ ప్రతిభ చాటాడు.ఆగస్టు నెలలో జరిగిన స్టేట్ లెవెల్ ఆన్లైన్ యూసి మాథ్స్ అబాకస్ పోటీలలో కేటగిరి 'డి' విభాగంలో ఎల్కెఆర్ గ్లోబల్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి రిత్విక్ మూడవ స్థానం సాధించి విద్యార్థి రిత్విక్ గుంటూరులోయూసిమాథ్స్ వారి ఆధ్వర్యంలో బహుమతిమరియు ప్రశంసా పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ కోటి నాగేశ్వరరావు వైస్ ప్రిన్సిపల్ నిర్మలాదేవి ఏవో రమణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి రిత్విక్ ను అభినందించారు.

## టీడీపీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది- ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో పార్టీకోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కచ్చింగా గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. గోనెగండ్ల మం డలం కులుమాల గ్రామానికి చెందిన కురువరాముడుకి సీఎం చంద్రబాబునాయుడు పంపిన ప్రశంశా పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ టీడీపీ యాప్ ద్వార పార్టీ కంటెంట్ను ఎప్పటికప్పుడు ప్రజలలోకి తీసుకువెళ్లడం వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో టాప్ స్కోరర్ గా కురువ రాముడు నిలిచారని అం దుచేత ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంశాపత్రంను పంపాడని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు టీడీపీ యాప్ మంచి గుర్తింపు తీసుకువచ్చిందని బీవీ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీరాసాహెబ్, ప్రధానకార్యదర్శి తిరుపతయ్యానాయుడు నాయకులు ఉన్నారు.



ప్రశంశా పత్రంను రాముడికి అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ

## గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయండి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** గణేష్ ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని తహశీల్దార్ నారాయణ రెడ్డి, బనగానపల్లె టౌన్ సి.ఐ క్రిష్ణయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారంనాడు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు భక్తులతో పట్టణ ప్రజలతో సమావేశాన్ని తహశీల్దార్ నారాయణ రెడ్డి, సి.ఐ క్రిష్ణయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. దీంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలు విజయవంతం కావడానికి ప్రజల సహకారంతోపాటు అన్ని శాఖల అధికారుల సహకారం కూడా ఎంతో అవసరం అని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వరద ప్రాంతంలో ప్రజలకు సహాయక చర్యలు చేపడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని అందుకు సంబంధించిన పూర్తి బాధ్యతలు అధికారులకు అప్పజెప్పడం జరిగిందని ప్రత్యేకంగా క్రిష్ణయ్య యాదవ్కు చరవాణి ద్వార వివరించినట్లు కమిటీ సభ్యులు గౌరవ అద్యక్షులు టంగుటూరు శీనయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు మల్లారెడ్డి, టీచర్ నాగరాజు, న్యాయవాది నాగేందర్ రెడ్డి, ఆర్. రాఘవేంద్ర, విద్యుత్ ఎ.ఈ శ్రీనివాసులు, పంచాయితీరాజ్ అధికారులు పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవ కమిటీ సమావేశ దృశ్యం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మిక ఎమ్మెల్యే అఖిలప్రియ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమెవిద్యార్థులతో వారి చదువుల గురించి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పరిశీలనలోపలు సమస్యలు తెలుసుకున్నారు. మరుగుదొడ్లు లేవని, స్వీపర్సు లేక చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో కసువు కొట్టే పనులు చేయిస్తున్నట్లు ఆమె దృష్టికి వచ్చింది. అనంతరం ఎమ్మెల్యే రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డకు డిగ్రీ కళాశాల తెచ్చాను అని గొప్పలు చెబుతున్న మాజీ ఎమ్మెల్యే నాలుగు గదుల్లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారని ఆమె ఎద్దేవా చేశారు. ప్రిన్సిపల్ ప్రవర్తన కూడా సరిగా లేదని అతనిపై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. కళాశాలకు సంబంధించిన వసతులను అన్నింటినీ తాను ప్రభుత్వం నుండి మంజూరు చేయించి ఏర్పాటు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించి గ్లోబల్ యాప్ కావాలంటే కడపకు వెళ్లి 14000 ఖర్చుపెట్టి చేయించాలని అది పైసా ఖర్చు లేకుండా మనం యూట్యూబ్లో చూసి క్రియేట్ చేసుకునే యాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివరామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గంగన్న, అధ్యాపక బృందం, టిడిపి నాయకులు భాస్కర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు




**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల ఏడవ తేదీన నుండి ప్రారంభం అవుతున్న వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, ఎస్సై .అశోక్ అన్నారు. మంగళవారం వినాయక ఉత్సవ కమిటీల వారితో స్థానిక సర్కిల్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ వినాయక ఉత్సవ కమిటీల వారు నియమ నిబంధనలు పాటించాలని పార్టీలకు అతీతంగా వినాయక చవితిపండుగనుజరుపుకోవాలన్నారు. పట్టణంతోపాటు మండలంలో వినాయకవిగ్రహాలను ఏర్పాటుచేసుకునేవారు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతులు తీసుకోవాలన్నారు. సింగిల్ విండో విధానంతో ఆన్లైన్లో అనుమతులు పొందాలన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలన్నారు. విగ్రహాల దగ్గర భక్తి పాటలతో ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. గ్రామాలలో నిమజ్జనం రోజున పోలీసు వారు సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలన్నారు. గ్రామాలలో మూడవరోజు నిమజ్జనం ఉంటుందని, పట్టణంలో నాలుగవ రోజు నిమజ్జనం ఉంటుందని వారు తెలిపారు. డీజే లకు అనుమతి లేదన్నారు. ఎస్సై జి. అశోక్ మాట్లాడుతూ వినాయక మండపాల దగ్గర భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకోవాలన్నారు. మండపాల దగ్గర మద్యం సేవించి అల్లర్లుకు పాల్పడితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిరెడ్డి, వీరభద్రుడు, ఎం. బజారు, మురళి రెడ్డి, మాధవస్వామి, సీఎం. మల్లికార్జున, సుధాకర్ గౌడ్, శాంతి, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ లేఔట్ల హద్దురాళ్ళు తొలగింపు



చాగలమర్రి టోల్గేట్ వద్ద అక్రమ లేఔట్ లో హద్దురాళ్ళని తొలగిస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని లేఅవుట్లలోఅనుమతులు లేకుండా అక్రమంగా వేసిన హద్దురాలను పోలీస్ బందోబస్తు మధ్య నంద్యాల డివిజన్ పంచాయతీ అధికారి రాంబాబు,మేజర్గ్రామపంచాయతీ పరిపాలనఅధికారి తాహెర్ హుస్సేన్లు మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ మండల కేంద్రమైన చాగలమరిలో 41 ప్రైవేట్ లేఅవుట్లు ఉన్నాయని ఇందులో ఏ ఒక్క లేఔట్ లో కూడా కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీతో, కానీ మేజర్ గ్రామ పంచాయతీ అనుమతి కానీ పొందకుండా హద్దులు ఏర్పరిచి క్రయ విక్రయాలు జరిపారన్నారు జిల్లా కలెక్టర్, కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అనుమతి లేకుండా ఉన్నాయన్నారువీటిని తొలగించేందుకు ప్రభుత్వంతోపాటు జిల్లా కలెక్టర్ అనుమతితో లేఔట్లో యజమానికి, భూముల యజమానులకు నోటీసులు ఇచ్చామని, నోటీసులకు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా ఉన్న లేఔట్లలో హద్దురాళ్ళను తొలగించడం అయిందన్నారు. చాగలమర్రిలోని మూడు లేఔట్లలో హద్దురాలను తొలగించడం జరిగిందని తదుపరి లేఔట్ లో యజమానులు, అర్జీ ఇచ్చారని క్రమబద్ధీకరణ చేసుకోకపోతే వాటిని కూడా తొలగించడం జరుగుతుందన్నారు. చాగలమర్రి, గ్రామాలలో నిర్మించిన లేఅవుట్లను వెంటనే ప్రభుత్వ అనేది అనుమతితోపాటు కూడా అనుమతి కుడా పొందాలన్నారు. ఇప్పటికైనా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరి ప్రసాద్ వీఆర్వో శ్రీనివాసులు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

## అంతరాష్ట్ర ట్రాన్స్ ఫార్మర్ దొంగల అరెస్ట్..



**డోన్ మేజర్ న్యూస్ :** ట్రాన్స్ ఫార్మర్లను దొంగలించి రాగి వైరును చోరీ చేసే అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేశామని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల కర్నూల్, నంద్యాల జిల్లాలలో 50కి పైగా కరెంటు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి వాటిల్లోని రాగి తీగను దొంగలించే ఉప్పరి శేఖర్, మేకల గిడ్డయ్య అనే కోడుమూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 4, 48,500 నగదును 150 కిలో గ్రాముల రాగి వైరు, నంబర్ ప్లేట్ లేని బజాజ్ ప్లాటినం మోటార్ సైకిల్ మరియు ఎనిమిది స్పానర్లు, ఒక కటింగ్ బ్లేడును వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు కర్నూలు నంద్యాల జిల్లాలలో అనేక ప్రాంతాలలో దొంగతనానికి పాల్పడినట్లు శ్రీనివాసులు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. టౌన్ సిఐ ఇంతియాజ్ భాష, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తను సద్వినియోగం చేస్తే సంపద

- ఘన వ్యర్థాల సంపద షెడ్ కోసం స్థలం పరిశీలన
- తిమ్మందొడ్డి, పొలకాల్ గ్రామాలను సందర్శించిన తహశీల్దార్ విజయశ్రీ

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్యం నిర్వహణ అనేది గ్రామపంచాయతీ ప్రాథమిక బాధ్యత. పారిశుధ్య నిర్వహణ ద్వారా సంపద సృష్టించడం అనేది గ్రామ పంచాయతీల బాధ్యత అందుకే చెత్త చెత్తకాదు సంపద అని అన్నారు. మండలతహశీల్దార్ విజయశ్రీ మంగళవారం తిమ్మందొడ్డి, పోలకల్ గ్రామాలను సందర్శించి ఘన వ్యర్థాల సంపద షెడ్ కోసం స్థలం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ ద్వారా సంపద సృష్టించే బాధ్యత గ్రామ పంచాయతీకే వుంటుందన్నారు. అందుకు తడి పొడి వ్యర్థాలను సక్రమంగా వినియోగించి వాటి ద్వారా వచ్చే వర్మి కంపోస్టును రైతులకు అందించే విధంగా గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయలని తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, ఈఓఆర్డి సందీప్,విఆర్ఓ లు గ్రామ పంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలను మొక్కుబడిగా కాకుండా

# నాణ్యతతో అందించాలి

**– డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంపై సమీక్ష**



కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం ద్వారా పాఠశాల విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వడ్డించే ఆహార పదార్థాలు మొక్కుబడి రీతిలో కాకుండా నాణ్యతతో అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి వంట ఏజెన్సీలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథక అమలులో సాంఘిక సంక్షేమ శాఖాధికారి చింతామణి, డీఈఓ సుధాకర్‌రెడ్డి, పీడియాట్రిషన్, న్యూట్రిషన్ డాక్టర్లు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సెక్రటరీలు, వంట ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్' రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం కింద నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని వంట ఏజెన్సీలను ఆదేశించారు. రోజు వారి మెనూ, మన జిల్లాలోని ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అందరి అభిప్రాయాలను తీసుకుని వాటిలోని మార్పులు చేర్పులపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. సంక్షేమ హాస్టల్‌లో పిల్లలకు వడ్డించే అన్నం మొక్కుబడి రీతిలో మెత్తగా, గట్టిగా వండకుండా సరైన పరిమాణంలో అన్నం వండితే పిల్లలకు కడుపునొప్పి సమస్య రాదని కలెక్టర్ తెలిపారు. కోడిగుడ్డు, రాగిజావా లేదా ముద్ద, స్వీట్ పొంగల్ తదితర పోషక పదార్థాలు పిల్లలు ఏవిధంగా ఇష్టపడతారో ఆ రీతిలో వంట చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా డొక్కా సీతమ్మ గొప్పతనం వివరించారు. ప్రతిరోజు ఒక పాఠశాలను సందర్శించి ఎండిఎంను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు.

# సోదరభావంతో వినాయక చవితిని జరుపుకోవాలి

**– పీస్ కమిటీలో ఎమ్మెల్యే**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి వేడుకలను ప్రతి ఒక్కరు సోదరభావంతో జరుపుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ హాలులో ముస్లీం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి డిఐజి, ఆదోని డిఎస్పీ, సిఐలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సోషల్ మీడియాలో అల్లర్లకు పాల్పడే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముస్లీం మత గురువులు, ముస్లీం సోదరులు, హిందూవులు ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో వినాయక చవితిని నిర్వహించాలన్నారు. వినాయకులను తరలించే ఘాటు వద్ద మార్గదర్శకాలను వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వినాయక చవితి రోజు అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్, ఛైర్మన్, వైసీపీ, బిజెపి, టీడీపీ, కాంగ్రెస్ నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు ముస్లీం మత గురువులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ముస్లీం మత పెద్దలు, నాయకులు

అన్ని రకాల రికార్డులను

# సక్రమంగా నిర్వహించాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆసుపత్రిలోని ధన్వంతరి హాల్‌లో హెడ్‌సిస్టర్స్, వార్డు ఇన్‌చార్జి హెడ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సంబంధించిన డ్రగ్స్‌స్టోర్ రిజిస్టర్ ప్రాపర్‌గా మెయింటెన్ చేయాలన్నారు. అన్ని విభాగాల రిజిస్ట్రార్, రికార్డులను తనిఖీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు వెంకటేశ్వరరావు, హేమనళిని, వెంకటరమణ, శారద, సావిత్రిబాయి, చిరంజీవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

వరద బాధితులను ఆదుకోవడానికి

# ముందుకు రావాలి :కర్నూలు ఎంపీ



వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** వరద బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. శ్రీపరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో విజయవాడలోని బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ వాహనాన్ని మంగళవారం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడను వరదలు ముంచెత్తడం బాధకరమన్నారు. వరదల కారణంగా అక్కడి ప్రజలు అన్ని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాత్రి, పగలు అనే తేడా లేకుండా వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు. వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

## కూలిన మట్టి మిద్దె... తప్పిన ప్రమాదం



**ఓర్వకలు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎన్ కొంతలపాడు గ్రామంలో సోమవారం రాత్రి మట్టి మిద్దె కూలింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సుంకన్నకు చెందిన మిద్దె కూలిందని ఆ సమయంలో వారు బయట రేకుల షెడ్డులో ఉన్నందున ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని అన్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం స్పందించి న్యాయం చేయవలసిందిగా కోరారు. గతంలో ఇంటి నిర్మాణం కొరకు అప్లై చేసుకున్న ఇల్లు మంజూరు కాలేదని ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని అధికారులను కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

**– ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ ఎమ్మెల్యేను కలిసిన దొర్నిపాడు ఎస్.ఐ వెంకటేష్

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు. మంగళవారం ఇటీవల దొర్నిపాడు పోలీసు స్టేషన్‌కు నూతన ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీ వెంకటేష్ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతన ఎస్.ఐకి శుభాకాంక్షలు తెల్పుతూ దొర్నిపాడు మండలం మా సొంత మండలం కావున నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ప్రజలకు నూతన చట్టాలపై అవగాహన కల్పించాలని గత ప్రభుత్వంలో డ్రగ్స్ బారిన పడి చాలా మంది యువత తమ జీవితాలను నాశనం చేసుకున్నారని ఇకపై ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఎస్.ఐకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఎస్.ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దండి



జి.సి పాలెంలోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**సూర్య ఎఫెక్ట్**

- **గ్రామ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
- **చెత్త సంపద తయారీ కేంద్రాలను ఆదాయ వనరుగా చేసుకోండి**
- **జిల్లా పంచాయతీ అధికారిని మంజులవాణి**

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** బండి ఆత్మకూరు మండలంలోని గ్రామాలను సమస్యలు లేని ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారిణి మంజుల వాణి పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి సూచించారు. మంగళవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన "చూడరు...చూసిన పట్టించుకోరు" అనే కథనానికి స్పందించి బండి ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మంజులవాణి మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యల పట్ల నిరంతరం అవగాహన కలిగి ఉండాలని , త్రాగునీరు క్లోరినేషన్ ,నీటి సరఫరా,వాటర్ ట్యాంక్ లు శుభ్రపరచడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల వ్యాప్తిని నివారించడానికి ఫాగింగ్ చేయాలని తెలిపారు. డ్రైనేజీల నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త సేకరణపై సూచనలు చేశారు.చెత్త నుండి సంపద తయారీ చేసే కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని



మాట్లాడుతున్న డిపిఓ మంజులవాణి

సిబ్బందికి హెచ్చరించారు. ఇప్పటికీ పలు చెత్త సంపద కేంద్రాలు వద్ద పిచ్చిముక్కలు విపరీతంగా పెరిగాయని రెండు మూడు రోజులలో వాటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటి నుండి గ్రీన్ అంబాసిడర్స్ ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి సేకరించాలని, తర్వాత చెత్త సంప్రదాయాల కేంద్రాల ద్వారా ఎరువులను తయారు చేసి గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులుగా మార్చుకోవాలన్నారు. సంవత్సరం నుండి



జి.సి పాలెంలోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

సంతజుటూరు గ్రామంలో గ్రీన్ అంబాసిడర్స్ లను నియమించకపోవడం పట్ల పంచాయతీ కార్యదర్శికి చివాట్లు పెట్టారు. అనంతరం జి సి పాలెం గ్రామంలోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని ఎంపీడీవో వాసుదేవ గుప్త, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ లక్ష్మీ నరసింహ తో కలిసి పరిశీలించారు.సంపద కేంద్ర నిర్వహణ ,పంచాయతీ సిబ్బంది పనితీరు మెచ్చుకొని పంచాయతీ కార్యదర్శి కి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓఆర్డీ నటరాజు పంచాయతీ కార్యదర్శులు రాంగోపాల్ రెడ్డి, సుబ్బారావు, వెంకటరాముడు, సునీత, సుజాత, రామచంద్రుడు గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, చక్రధర్, చెన్నయ్య, అశోక్ ,వెంకటేశ్వరి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.